# శివరేత్రి సంబరం

[కథానిక]

= శ్రీ మాధవపెద్ది గోపాలకృష్ణ గోఖలే =

"అయితే అన్నకు బువ్వెత్త కెల్లవేందిరా కొండయ్యా?" అని యిసుగుతో అరిసింది కొండయ్య అమ్మ యీస్పెరమ్మ.

"..............."

"నూ పలకవేందిరా గానిగెద్దుకుమల్లే? గొంతు గుంజకబోతుండది కాత్తె మాట్రా కొండయసచ్చినోడా?"

"నన్ను కొండకు పంపిత్తానంటే?" మాట వల్లగా రానిచ్చాడు కొండయ్య, శివరేత్రి దగ్గిరకొచ్చుంటాన.

"ఆడే పడి సావు—కొండేందీ! కొండేందిరా మాయిదారి పచ్చి?"

"నే బోను!"

"యాడికిరా నూ బోందీ?"

"నే బువ్వెత్తికెల్లనే!"

"పాళ్లు రాల్దత్తా ఎదవసచ్చినోడా! ఎత్తికెల్లకుంటే యియ్యాల్నీకే వుండావుండయి!"

"నన్ను కొండకు పంపిత్తానంటే!"

"కొండేందిరా నీమొదులారా?"

"కోటయకొండకే!"

"కోటయకొండకూ! యీడి కేం బుట్టిందమ్మా!"

"నే బోల్చిందే! సూరాయాళ్లంతా ఎల్డం లేదమ్మా?"

"ఆ సూరాయిగాడంట్రా—ఆ కబోది పచ్చంట్రా నీకెటుసేరి – అటనే ఎల్దువులేగానీ, ముంగల బువ్వెత్తుకెల్లూ, అగ్య కేకలేత్తావూ!"

"అయితే పంపిత్తానంటావా?"

"యీముద్దేందమ్మా నాకూ ఓసెంప కూడెత్తికెల్లాల్సిన పనుంటేనూ–మొకులు నూ లోనికి బా, నీ కతేందో ఆయి ద్దేలత్తావూ–"

"ఓ అయ్యోవ్, సూడే పడ్దోత్తుండదీ–"అంటా యిదిలిచ్చుక, లోన ఒల్లు చరిలేక పొండుకునుండ కోటయ్యకాడికి లగెత్తుకెల్లాడు కొండయ్య.

కోటయ్య కిట్టకాలవలో బల్లకట్టు నడుపుతాడు. పెల్లాం, యిద్దురు పెరిగొత్తుండ పిల్లకాయలతో కాపరం కాత్తె సుమారుగా చరిసూసుకుంటా పోతావుండాడు కోటయ్య. మడిసి గొడ్డపాలుకుమల్లే సిసలయిన గట్టిమీన బోతావుండా, కాల్దోసం సెట్టంలో రెన్నాల్నించీ కాయలాన బడ్డాడు రతంలాంటి కోటయ కాత్తా.

"అబ్బ, ఏందిరా జాతర సేత్తుండావు కొండయ్యా? దా, యిటొచ్చీడ కూకో."అంటా కొండయను దెగ్గిరికి లాక్కుండాడు, మంచంలో ఒనుకుతా పడుండ కోటయ్య.

"ఏందయ్యా యీడ్తో పెలయంగా వుంది దినవూ! ఆడ కూకోఎట్టుకుంటే ఎట్ట సుదురుద్దీ? నూ లేసిరావేందిరా అన్నకు బువ్వెత్తుకెల్దువూ?" అంటా తనూ లోనకొచ్చి సేతులాడిచ్చింది యీస్పెరమ్మ.

"ఏందే అణ్ణి గాబరాబెడ్తావూ? కాత్తె అన్నకు బువ్వెత్తికెల్లరా అంటే ఎత్తికెల్లడంటే?"

"ముంగల యిణ్ణి కోటయకొండకు పంపియిట వేందో యిశారియ వేందీ? ఏందోనయ్యా పానాలు శాదేసి తోడ్తుండాడూ!"

"నూడయ్య ఎట్ట సెప్పద్దో! పంపియ్యాలంటే మాయ్య పంపీ డనుకుండావా? ఏంయ్యా?"

"వూఁ పొయ్యావులే పొలుపు దీసుక బాదే ఓళ్లు—"

"నూడయ్యా!"

"నువ్వెండే మొదులూ—యిప్పట్నుంచీ కొండ లేందిరా కొండయ్యా?"

"ఏంయ్యా, అల్లంతా పోతం లేదయ్యా కోటయకొండకూ-నూరాయ్, బూసాయ్, యీరాయ్-మరి-మరామైన-కోడూరి పెబ ఎల్తావుంటే—"

"ఆఁ యీపిస్కపిట్ట ఎంటుండాలె గావల్నె మెల్లో గజ్జ లాడిచ్చుకుంటా—"

"నూడయ్యా!"

"నువ్వేందే మద్దెనా—వూఁ-నే దేలుత్తాగా."

"నాకేవీఁటికిలే!" అనంది యీస్పెరమ్మ యవారం సప్పన గెహిత్తా.

"పోవద్దంటే అయ్యా?"

"అటనే పోదువులే. యిప్పుడాల్నుంచి గడబిడ ఏవీఁటిగానీ—"

"కాదయ్యా, ఎల్లుండి మద్దాన్నంకాణ్ణుంచి కోడూరి పెబ ఒచ్చుద్దంటా—"

"అటనే పంపిత్తే చరిగా! ఆడికి బూకట్టిచ్చి పంపీక అట నిలబడి నూత్తా వేందే? నూ అణ్ణెం అన మాటూ, ఆ డసలు మంచోడుగాదూ! కాత్తె దబ్బున బొయిరాయ్యా పొద్దుబోతుండదీ!"

"యీవజాన దౌడుమీ నెత్తికెల్లనూ-అయ్యా! యియ్యాల అన్నతో ఆడే పొండుకోనంటే? అన్నరామన్నాడే అయ్యా."

"ఆడ నూ దేనికిరా తగలాటానిగ్గాకుంటే? ఒద్దులేయ్యా, యింకోపా లెల్దువుగానీ!"

"బల్తమాళగుంటదే ఆడ అయ్యయ్యా మాట్టాడుకుంటా పొండుకుంటే!"

"దబ్బున బోరా ఎట్టనోగట్టా! సిలిపేసాలు సెయిక కాత్తాడ బద్రం! అన్నను కనిబెట్టి నూడమ్రోయ్"

"ఎల్లుండి మద్దాన్నం పంపియ్యాలయ్యోవ్-"

* * *

నెత్తిన బువమూటా, సేతిలో ఎదురుకర్రా, మెల్లో గజ్జలాడిచ్చుకుంటా, కాలవగట్టు మైలుపై సిల్కుపయానానికి వుసారుగా పదా లొదులుకుంటా, కూత్తె లెక్క కొండ యెయ్యేచ్చేతలికి, పొరిగింటి ఆదిలచ్చి బుంగ సంకనెట్టుక, వూరెలపల బాయికాడికి నీల కొత్తా కొండయకు జతబడ్డది, కొప్పు నిగిడిచ్చుకుంటా.

"హుఁ! యాడికి బయిలెల్లినా పొద్దెదురేందంటా!" అని కాత్తె గట్టిగా అనుకుండాడు కొండయ్య, కాలుసాగిత్తా.

"మసగనూపులోళ్లకు మరింకెట్టుంటదీ!" మరి కాత్తె యిసురుగా అనుకుండది ఆదిలచ్చి, కొండయ్యెంటనే నీలకుబోతా.

"పిస్కపిట్ట ఫుఁయ్‌ఫుఁయ్!"

"సాల్లే సంబడం! ఎందుకయ్యా అట నోరు జారుద్దీ?"

"పొద్దుటాల నన్నెక్కిరిత్తివే?"

"ఎప్పుడయ్యా?"

"ఎప్పుడా! బజన్నెక్కల్తో మాదూ ణ్ణాడిత్తుంటే, దడికాణ్ణుంచి ఎక్కిరీలా?"

"ఆట్నికుడా ఎంట తెచ్చుకోబొయ్యా?"

"ఆఁ, నీకు పెల్లిసెయ్యాలనీ!"

"ఆడే వొచ్చుద్ది—పెల్లిమా బెత్తావంటే!"

"నే కోటయకొండ కెల్తున్నాగా!"

"…………………!"

"మాయ్య నన్ను సూరాయాళ్లతో కొండకు పంపిత్తాన్నాడుగా!"

"ఒట్టిదేలే!"

"వుప్పుడేగదమ్మా నే అడిగొత్తుండదీ"

"నిజవంట్రా?"

"ఎల్లి మాయ్య నడుగూ! కాదంటే అప్పుడనాల్సిందే!"

"ఎందుకయ్యా కొండకూ?"

"నే బోతాగ!"

"యీడ బాగుండకయ్యా అడకు బొయ్యే? మనూర్లో రతం కడ్తారంటా, బాం డాయిత్తారంటా, రంపుల్రాటాం ఒచ్చుద్దంటా, చుబ్బయ్య అవ్వాయి సువ్వాయి దెచ్చాడ్రా—"

"యిట్టాటియి కొండకాడ లచ్చ లుంటయి లేయే! గనగన గెంటలాడ్తా రంగురంగు పెబలూ, గులాందుమ్ము ల్లెగుపుతా ఎట్టాటి మనగాడెద్దు లొత్తయ్యనుకుంటా–"

"ఆడ జనం తొక్కిళ్లుబడ్తా ఓరిమీనోరు పడ్తా వుంటే పిల్లోళ్లు సత్తారంట్రా, మాపిన్నావఁ సెప్పిందీ!"

"యియ్యన్నీ నాకు తెల్చులేయే! యీకొండయముటా ఎల్లిందంటే ఆ డ్డోజనఁ వాగుతారంటే ?"

"ఒద్దులేరా యీడ మా బాగుంటదీ! మరే, నా కొత్తరయికా, కొత్తకోకా మామ్మ ఏసుకోమందిగా"

"అరఅరా అంటంటే కోటయసావిఁ దిగిలాల్సిందే!"

"యిగమీన ఎక్కిరియనుగా"

"అరఅరా, లెగిసిపోతావుంటే—"

"పానీలేరా–నే ఎల్తుండా—"

"ఎల్లాల్సిందే అరఅరా —"

* * * *

పదమ్మీన పదం దులుపుతా, అడుగడుక్కూ ఎగిరెగుర్తా, మెల్లో గజ్జలు జిగ్ జిగ్ మంటా, నిమట్ల మీన మైల్లెక్కా పయానం జేసి, వుసారుగా కాలవగట్టెక్కాడు కొండయ్య. సీకటి కమ్ముకుండది. తలతల నచ్చిత్రా ల్నాడిచ్చుకుంటా రయిఁరయిఁన లగుదోల్తుండది కిట్టకాలవ, కెరటాల్ని 'ఎడాపెడా యిసుర్తా.

"ఓ అన్నోవ్ ?" అని కేకేశాడు కొండయ్య.

"ఓ అన్నోవ్ ?" అనరిశాడు కొండయ్య, బల్లకట్టు మీ నోరూ లేకుంటే.

"ఓరి రారా రారా కొండయ్యోవ్ !"

"చినయ్యన్నా ? యాడ్రా నువ్వూ?"

"ఈమర్రిసెట్టూడలమీన్రోవ్."

"ఆఁ, ఏందిరా ? ఆ డేం జేత్తుండావురా-వూగుతుండావంట్రా ? అమ్మబుల్లో!" అంటా సెట్టు క్కాత్తెడంగొచ్చి నిలబడ్డాడు కొండయ్య, మూట దింపుక యింతగా సూత్తా.

"ఓ ఏడుకొండలా ఎంకట చావాఁ
నీకు నాకూ జోడు అయితే
నల్లగొండా లడ్డవఁయితే
నీలి మేకము నీరుగార్చెరా
ఓ ఎత్తుకొండలా చుందరనాసావాఁ
నీలి మేకము నీరుగార్చెరా.
హూాయ్, హోయ్, దూకుతుండా నూసోక్క,
నూసోక్క —"

"చినయ్యన్నోవ్—దడిపీమాకరా సత్తుండానూ! అమ్మబాబో! ఆ డిప్పుడంట్రా వూగేదీ? ఆ డేఁ వుంటయ్యో తెల్చా—"

"ఎహెహెహెహెహే—"

"అట నవ్వమాకరా పీసుపీసుమంటుండదీ—"

"ఓ కోటయ్యన్నోవ్ —ఓ బల్లకట్టుకోటయ్యన్నోవ్? బల్ల నిట్రానియ్యయ్యా, దబ్బున దాటాల పొద్దుబోయిందీ !"అ నోమడిసికంటం, అవకాడ గెట్టుమీన్నుంచి కేకేసింది, సెట్టుదుబ్బుల్లో అసలిగ్రహం అగుపీకుండా.

"ఓ రామడ్చీ? ఒత్తుండా ఒత్తుండా నిలబడూ-దార కొండయ్యోవ్." అంటా బల్లకట్టుగోలు సిప్పి

తజామంటా బల్లమీాసేసి, ఆతలేవుకు బల్లకట్టు నొది లాడు శివయ్య, గెవ అనుబవంగా ఏత్తా.

"ఆ కేకేసిం దెవురో!" అనుకుండాడు కొం డయ్య, ఎక్కి బల్లకట్టుబద్దెల్ని గెట్టిగా పొట్టుకుంటా.

"ఏవూరనో్నవ్? యిద్దు రుండట్టుందే — ముగ్గురే!" అని యిశారించాడు శివయ్య, బల్లకట్టు దరికి సేరుత్తా.

"మాది మాలపిల్లిలే— ఎక్కడేందే, ఎక్కడరా చుబ్బియ్యా—ఆఁ యిగ పోనీ బాబూ. నూ కోటయ కొడుకు వెట్టా? ఆరెవురూ, ఆ కూకునుందీ?"

"నాతమ్ముడు కొండయగామా! రెన్నాల్నుంచీ అయ్య లెగవకబోతేనూ—"

"ఎట్టెట్టా! పిల్లలు మంచోరే! మీాఅయ్య మంచోడుగదూ? కొత్తె ఆయినమా ట్నిలబెట్టండి బాబూ! నే పువాకు అమ్మకుండే దినాల్లో మామాట మంచుండేదిలే మాయిద్దరికీ! రేత్రి కిడే పొందు కుంటా కెట్టా? యీాడ పాకా వుండదిగా మరింకేం! పిల్లలు-సీకట్లో బద్రవఁయ్యోవ్! సన్నా సెదవ లాల్లీల్లు సేరి రేత్తుర్లు తుమ్మలుగొట్టి బల్లమీా సేసుకుబోతా వుంటారు, కొత్తె నూసుకోండి! బయిఁవేడ్డిగానీ, మీా అయ్యంటే ఎటనయినా ఆడలుగామా! అదెప్పుడో ఓపాలి, యీాడ ఆపాలెం రాతారిబోటు, జోపాలు బిరుగా బత్తీఅయి, బోలేవోఁ బోర్లబడి, ఆ ఎక్కిన ఒందదగ్గిరదగ్గిరజనంలో, కొంతమంది యీాత్తా, మరి కొంతమందేవోఁ బుటకలేత్తావుంటే—రేత్రి అంత దైర్నెం ఎవురి కుఁటదయ్యా? ఆమీాన మీాఅయ్య గాదూ యీాదుకుంటా పదిపన్నెండుగుర ఒడ్డుకు లాగిందీ, పొయినాల్లు పోంగా! పొర్దలిటుంటే బల్లకట్టటు బోద్దాడికీ! ఆ ఆవులిత్తా సచ్చిం జనం, ఆ యిసయం తలుసుకుంటేనే గుండె బేజారవుద్ది!-దిగండి దిగండి-దిగవేందే యీారాం-పొద్దుబోయింది. ఎల్లొత్తాం బాబూ-బద్రవఁయ్యా —" అంటా మడిసీమడుసులు ఎవురు బలానా రయిందీ తెలవకతలికే సీకట్లో మల్లీ గెట్టుమీాన సెట్టల్లో బడి, ఒచ్చిన యిగ్రహాలు ఒచ్చినట్టుగా ఎటువటు జారుకుండై, తబతబమనుకుంటా.

"నాకు తెలవదే!" అనుకుండాడు కొండయ్య, బద్దెలకటనే కరుసుకుంటా.

"దిగివేందిర కొండయ్యా?" అన్నాడు శివయ్య, బల్లకట్టు కట్టేత్తా.

"జనం ఆవజాన సెత్తే బోపాలు పెవాఁదవేఁ!" యిసయం తూాకంగుంటంలో కొండయకు మైకం కమ్మింది.

"ఓరి కొండయ్యోవ్? యియ్యాల నూ బల్లదిగ వేందిరా ఆకలయి సత్తంటేనూ?"

"అది మునిగింది నిజవేఁనంట్రా?" బల్లకట్టు దిగాడు కొండయ్య, యీారంగంలో దుప్టి బెదిఁసినోడికి మల్లే.

"వారి పానీరా, ఎవుడో సోంబేరెద వన్నాడంటా! బువమూ టేడ బెట్టా—యీాడుందిగానీ, అమ్మియ్యా లేం జేసిందిరా బూాలోకి-నూ దిన్నావంట్రకొండయ్యా? ఓ ర్దావేరా కడుపుగాలి సత్తంటేనూ!"

"యీాడ సీకటి యిట్టుండదేరన్నా!"

"ఓ ర్నువుండ్రా ఆడా-గోగాకుయిగురంట్రా-వుచ్‌వుచ్-కండా, రెల్లా, మూాల్లా - వాస్టీసె-యీాడ సాంబార్కారం వుండదరయ్యో కుయ్యోడా-రారా రారా, యీాడకూకోరా-యీాదుత్తలో దేందిరా?"

"పెరుగుబువ కట్టిందిరా"

"అచ్చురేగానీ, పువాకు దెచ్చావంట్రా?"

"అమ్మ సంపుద్దనీ—"

"ఓ ర్నన్నా సెదవా! అందుగ్గాదంట్రా నిన్నంపలా టాడిచ్చేదీ"

"అది గాదురా, తెలుత్తే సంపుద్దని రెండే ఏకు కొచ్చారా!"

"మరి నానుత్తావేందిరా బుల్లోడా మాట జార్నికుండా! అయితే అయ్య ని న్నీడ పొందుకో మన్నాడంట్రా?"

"అటనే పొందుకోమన్నాడుగానీ - మనయ్య బోపాలు మంచోడుగదంట్రా చివయ్యన్నా? మరే - ముంగలే-నన్ను కొండకు పంపిత్తాన్నాడుగా అయ్యా!"

"కొండేందిరా–కోటయకొండకంట్రా?"

"యీరాయ్, నూరాయ్, బూసాయ్, సేనూ-మరేవోఁ—"

"వారి సాల్లేరా యిరగబోడిసేవోళ్లు లేకా! ఏందమ్మో నూ ఎల్లి పగల్దీసే దాడా?"

"నీకేవఁయ్యా మేం బోతే? అయ్య పంపిత్తాన్లా?"

"వారి పోరా, యీడ గెడవురేత్తాకూకుంటారూ!"

"మరి, అయ్య సెప్పలేదయ్యా నిన్నీడ బల్ల నడపమనీ?"

"ఎంత సెడ్డా పద్దాక దేపసెట్టా!"

"ఆఁ, అయ్యకు దెలుత్తేనా!"

"వారి పోరా నీ కొల్లు మా బల్చిందీ! నాకు మటు కుండదెట్టా?"

"నీ ముల్లుగర్ర నాకిత్తావంట్రా?"

"నువేందిరా గోవాఁరికి మల్లే పొట్టుకుంటా! ఆల్చిచ్చాల్చిందే—ఏదీ, ముంగలావువాకిటిచ్చి–బూదింటవఁయిందా–నీ ల్దాగుదాం దా!"

"యీడ గోంద్రుకప్ప లుండవుగందా–మరి, ముల్లుగ ర్రీవంట్రన్నా?"

"తాల్రా నువ్వూ, యిదేందో తిరుగుడుగుంటేనూ! అయితే బూసాయి నిజం గొత్తాడంట్రా? బల్కుశాల గుంటదే! యీడీతె డ్డేందంటా యవదానం మిగిలిపాతంటే! కొత్తె పాకలో సాపుంది యిటు దీసక రారా, యీడ కూసేపు కూకందాం."

"యాడా ఎల్దుల్లేంది ఎట్టయ్యా-"

"కంచావేడు యీడుత్తావంట్రా? ఏందో యీన కొంచె కెల్తాడంట—"అంటా కొత్తె ఎడంగా వుండ పాకలో కెల్లి ఆడీడ సీకట్లో దేవులాడి సాప బయిటి కీడ్సుకొచ్చాడు శివయ్య, ఎలికా బొలికా కొత్తె లెక్క ఎంట బడ్తావుంటే.

"దార కొండయ్యా, యీడ కూకందాం. ఏది పువాకూ–నుప్పెట్టి దెచ్చావంట్రా?"

"చర్లే నయం, నీకాడ లేదట్టా? యియ్యాల ఎట్టాగబ్బా?"

"యింద, కూత్తె నోట్లో ఏసుకో-ఎవురన్నా ఒత్తావుంటారుగా."

"ఏఁవొత్తారో! యీడ యింత సీకటి గుండ దేందబ్బా! యీమర్రిసెట్టు మా మీనమీన కొచ్చుద్దేం! అయ్య యీడ ఒంటిగా ఎట్టుంటాడబ్బా-అయితే ఆడెవుడో యిందా కనిపోయింది వుట్టిదేనంట్రా?"

"ఎవుడాడూ—ఆళ్లా, మాలపిల్లిసంచూ! ఏందో కూశాల్లే పానీరా."

"మొదు లీడ జనం మునిగింది నిజవేఁనంట్రా?"

"ఆ యవారం నే నోపాలి యిన్నాలే! ఎటనంటావా? పిల్లా జల్లా, ఆడోరూ, ఓనలబై పైసిల్కు ఆవులించి పానా లొదిలారంట! ఆల్లల్లో కొత్తె యీత దెలిసుండ మొగోల్లు సందట్లో సల్లగా యీ ఆడోళ్ల మెళ్లోవి అందినకాడికి గుంజకపొయ్యారంట! మా పెద్ద జాతర్లేరా, యింటుంటే ఎటనో బొయింది పానం!"

"మరి మడుసు లావజాన సత్తే దెయ్యాలై ఆడే తిరుగుతావుంటారంట నిజవేఁనంట్రా!"

"యియ్యన్నీ సన్నాసిమాటల్లేరా! అయితే మొటుకూ, యీమద్దనే ఓతమాశ జరిగిందంట కొండయ్యా! ఓపాలెం మడిసేనంటా, రేత్రి నడిగడ్డ బొవాలు తొందరపనిమీన యీగట్టునే పోతావుండాడంటా! కొత్తె బాగా పొద్దుబొయిందంటలే. ఆమడి సావజాన దొబుదొబున పోతావుంటే - 'యి హి హి హిహిహీ-' అంటా గిలగిల ఎన కవురో యికిలిచ్చినట్టయిందంట–మ రామడిసి ఏ వాఁలోసిత్తా పోతావుండాడో- సెట్టుమీన గువ్వలు కావాఁలనుకుంటా కొత్తె లెక్క పొయ్యేతలికీ- 'బో టెక్కుతావంయ్యా' అనెవురో సెవుకాడ పుసపుస మన్నట్టయ్యా- అట్ట కొత్తె ఎనిక్కి తిరిగి నూశాడంటా, బోలేపైఁనా ఎనికీ ర్తె ఒత్తుండ దేవోఁనీ–ఆ దెవురూ లేరు! యీయవారం ఎట్టాటి దైందీ గబాల్న మడిసికి తగిలేతలికీ - ఆవజాన నీలుగారిపొయ్యాడంటే నమ్మా

ల్చిందే - ఎంటనే¦కాలవలో ఏందో పెలపెలమందంట- ఓయెొ్మ ఓమ్మో అనరుపులంట -"

"ఓఅన్నోవ్ - చివయ్యన్నోవ్-" ఒనుకుతా శివయ్యను గబాల్న వాటేసుకుండాడు కొండయ్య.

"ఏందిరా - ఏందిరా కొండయ్యా - "

"ఆ ఎల్దు రేందిరా- "

"యాడ్రా?"

"ఆతలగెట్టు - సెట్టదెగ్గిర - దెయ్యం - కొరివి దెయ్యం-"

"తన్నంఁడ్రా ఎదవనూ - ఆ జేం లేందే?"

"ఆడేరా - అదిగో - ఏందో కదులాడ్తుండది— ఆడ్తుండది!"

"యాడ్రా—ఎవురామడ్సీ? ఓరామడ్సులూ?" అ నరిశాడు శివయ్య.

"మాది తుమ్మలగుంట, సింతపల్లి పోతుండాం లేవయ్యోవ్! బల్లకట్టుమడిసి వెట్టా?" అంటా సిన్న లాందా రాడిచ్చుకుంటా దచ్చినంగా ఎల్తుండా రెవురో మడుసులు, అటు దిగువతుమ్మలగుంటనుంచి కాలవ గెట్టుమీన బాటకొత్తా.

"అఁ మేవేఁలే, ఏవూ రెల్తుండారనీ—వూరక నేలే".

"ఆళ్లు మడుసులేనంట్రా!"

"తొక్కంఁడ్రా ఎదవనూ! పానం బోతే అడలు బుట్టే! యిట్ట సెవఁట కొరుద్దేరా నీ ఒల్లూ—ఓ రదురు పచ్చి!" అ నోసరువు సరిచాడు శివయ్య, కొండయ్య యీపుమీన బలంగా.

"అయ్యొ సత్తిన్రా చివయ్యా! యిందుకేనయ్యా తోడుపొండుకోను రామందీ? యిం కీ రేత్రి కీడుంటే పానం ఆవులియదంటా! నే యింటికి బోతా!"

"మెడిరుసుద్ది!............ఏందో కొండకు బోతాడం టీ మొగోడు!"

"వూఁ ఎల్ల కీడ కూకుంటారు! అయ్యా పంపి త్తాన్లా? నాబజన్నెక్క లేడ బెట్టానబ్బా-ఏందన్నా ఆడేందో యినిపిత్తుండదీ-ఏందో అరుత్తుండయిర బాబో"

"ఓహూఁ - ఓహూఁ - ఓహోఁబిహీ - ఒహూ ఓహూఁబిహీ—" అంటా దూరాన యినొచ్చుద్ది ఏందో బజనకుమల్లే.

"సంపుతా ఎదవా అరిశావంటే—యాడ్దో మీనాకుమల్లే వుండదే—"

"వుఁఒహూఁ — వుంఒహూఁ — ఒహోఁబిహీ ఒహోఁ—హోల్భాయ్—ఎఏఁ, అఁఎఏఁ—"

"వుప్పుడంట్రా యాడన్నా మీనాలొచ్చేదీ! నాకు దెల్చులేరా అయి మీనాలు మోసుకొత్తయ్యం టా! వామ్మో,ఓయ్యో-నేబతకన్రా చివయ్యన్నోవ్"

"ఎహె గెట్టిగా అరవమాకా! తాఁ్రా ఎవురో మీనా ఎక్కల్తుండట్టుందీ — ఒరె యాడవమాకురా కొండయనాయనా! వుప్పుడు నే నేం సెయ్యాలబ్బా —ఒ ల్లిట్ట దిగజారుద్దేందీ—వున్నానికి అయి కాదు గందా - కొండయ్యా? ఓరేయ్ - యాడికిరా ఎల్తుం డావూ - ఓరీ కొండయ్యోవ్-అడ నిలబడ్రా ఒత్తుం డానూ - లగెయిమాకురా—"

"వామ్మో ఒత్తుండయిరో-" గట్టు దిగి డొంకన బడి ఒల్లు తెలవకండా లగెత్తుండాడు కొండయ్య.

'ఒహోఁబిహీహోఁ ఒహోఁబిహి-హోల్భాయ్-'

"ఓరి కొండయ్యోవ్ - ఓరి కొండయ్యోవ్ -" కొండయ్యెంటే లగెత్తుండాడు శివయ్య గాబరా ఎదు ర్రొమ్ములకు తంతావుంటే.

"ఓబల్లకట్టాయినోవ్- ఓ ఎవురయ్యోవ్ లగె త్తేదీ—" అంటా ఎనకగెట్టుమీన కేక లేగిసినై.

"ఓరి కొండయ్యోవ్ - నన్ను సంపుతుండయి రా - లగెయిలగెయి—" నరాలు సల్లొదుల్తుండయి శివయ్యకు.

"ఓ ఎవరయ్యోవ్ - నిలబడూ, నిలబడూ—" ఎనక లగెత్తుకొత్తుండా రెవురో.

"సచ్చాన్రా చివయ్యన్నా—"

"లగెయి-లగెయిరా-కొండయ్యా- వాయ్యో—" కాల్జారి, దిమ్మదిరిగి బొక్కబోర్లా బూమీ్మన పడుండ

కొండయమీనగా పల్టీలేత్తా సుట్టసుట్టగా పడి పోయ్యాడు శివయ్య, దుమ్మ్మ లైగుపుతా.

ఎనికీ ద్దే దబాదబా అంగలేసుకుంటూ, ఎగశాస దిగశాస బుసలిడుత్తావుంటే, రైనుబండికి మేకు దిగేసినట్టు పెడీల్మ నాగిపోయిం దాయిగ్రహం, బూమ్మీన సాపసుట్టగా పడుండ కొండయ్య శివయ్యల కెల్లి మెరుత్తుండ కల్లతో యింతగా సూత్తా.

"ఓ ఏవీఁయోవ్? యీపిల్లలు బంగారంగానూ, యాడో దడుసుకుండట్టుందే - అరెరెరెరే, యీ కోట య్య పిల్ల ల్నీ వీఁటికి తోలాడబ్బా!

ఓఏవీఁయోవ్—నూ చివయ్యవు గాదంటయ్యా? ఓయి మీపిల్లోళ్లు సల్లగుండా! యిదేందియ్యా అట లగెత్తుకొచ్చి పడిపొయ్యారూ?"

"నన్ను సంపమాకే తల్లా, నే నేం ఎరగనే—" అంటా లెగిసిన మద్దెలో నే ఒనికిపొయ్యాడు శివయ్య.

"యీపిల్లోణ్ణి దొంగల్దోలా! నే సాకలి గుర వాయిని బాబూ—యీయవార వేందంటా!"

"ఆఁ, అ య్యటనే అంటయిలే—నూ ఎటుగా ఒచ్చాయ్యా?"

"ఏహె తాలూ-పిల్లో డవజాన పడుంటే—ఆరెరెరెరే, దిమ్మరబోయ్యాడు పిల్లోడు కాత్తా—యిటు రావియ్యా నీచివయ్యదొంగల్దోలా—యింకా నయం నే మీ నాఎంట పోకుండా యిటొచ్చా గాబట్టి—"

"కొండయ్యా—"

"సంపుతండయిర చివయ్యనోన్వ్—"

* * *

ఆదెబ్బదెబ్బా అయిదార్దినా ల్దాటి శివరేత్రి పొద్దుట కనంగా గానీ కొండయకల్లు నికరమైఁన సూపుకు రాలా.

"అరఅరా, తొయిరేందిరా పెబనూ—"గబాల్న తాడేసి లాగినట్టు మంచమ్మీన లేసి కూకుండాడు కొండయ్య బిత్తరబోతా.

"నే ఆదిలచ్చిని—పానం దీశావుగదంట్రా కొం డయ్యా! ఎన్ని పెబ లొచ్చినయిరా కోటయకొండ కూ?" అనంది ఆదిలచ్చి, కొండయను యింతగా సూత్తా.

"యిదేందీ—చివయ్యన్నా?"

"చివయ్య కొండకెల్లాడుగా, కోటయమావఁకు కాత్తె కుశాలగుంటే!"

"ఆఁ, యీఁ—మాయ్యతో సెబతా నుండు—ఓ అమ్మోవ్!"

"యియ్యాల చివరేత్రి, యింకేం బోతా కొండకూ! మనూరి రతానికి సూసోక్క ఎట్టాటి రంగు రంగులగుడ్డ లేశారో—"

"మొదు లా డెందుకెల్లాడు కొండకూ?"

"గొబ్బిరికాయ కొట్టిరమ్మని పంపీలా కోటయ మావాఁ—నీబజన్నేక్క లెత్తికెల్లాద్రా చివయ్యా!"

"ఆఁ, యీఁ,—ఓఅమ్మోవ్—"

"యీరాయా ల్లీడే వుండాద్రా కొండయ్యా! తెల్లారకతలికే రంకుల్రాటాం ఎక్క కూకుండాద్రా!"

"ఆఁ!"

"మూడుండయిరా రంకుల్రాటాఁవులూ!"

"ఆఁ!"

"ఓ చాయిబే, ఎలుగ్గొడ్డును తెత్తేనూ, సూ రాయి దాని కెనకమాల కెల్లీ, పుల్లతో పొడిసేతలికీ—"

"అట సెప్పవేందే నాకొత్తకోకలబుల్లా— యియ్యాల ఎట్టుండావుంటది, పదవేందే ఎటో సూ త్తావూ!"